క్లుప్తంగా

అష్టోత్తర దీపారాధన



చిల్పూరు: చిల్పూరుగుట్ట బుగులు వేంకటేశ్వర స్వామి సన్నిధిలో శనివారం భక్తజనసందోహం నడుమ అష్టోత్తర దీపారాధన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆలయ ఈఓ భాగం లక్ష్మీప్రసన్న ఆధ్వర్యంలో భక్తుల సమక్షంలో అర్చకులు రవీందర్‌శర్మ, రంగాచార్యులు, కృష్ణమాచార్యుల వేద మంత్రాల నడుమ వైభవంగా దీపారాధన చేపట్టారు. సిబ్బంది రమేష్, వీరన్న, మల్లికార్జున్, లక్ష్మి, వసంత, స్వరూప, కృష్ణ, మహేష్ పాల్గొన్నారు.

కేసీఆర్‌ను కలిసిన బబ్బూరి శ్రీకాంత్ దంపతులు



దేవరుప్పుల: గజ్వేల్‌లోని ఎర్రవెల్లి ఫామ్‌హౌస్‌లో బీఆర్‌ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌ను పెద్దమడూరుకు చెందిన బీఆర్‌ఎస్ యువజన జిల్లా నాయకుడు, ప్రముఖ వ్యాపారి బబ్బూరి శ్రీకాంత్‌గౌడ్ కుటుంబసభ్యులతో శనివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా మండలంలో పార్టీ బలోపేతం కోసం మాజీ మంత్రి దయాకర్‌రావు నాయకత్వాన పాటుపడుతున్న తీరుపట్ల శ్రీకాంత్‌గౌడ్‌ను అభినందించారు. తెలంగాణ ప్రజల సంక్షేమం కోసం ప్రతిపక్షపార్టీగా యువజన నాయకుల పాత్ర కీలకమని సూచించారు.

వైభవంగా దుర్గామాత ఉత్సవాలు



బచ్చన్నపేట: మండలంలోని లక్ష్మాపూర్ గ్రామంలో దుర్గామాత ఉత్సవాలను వైభవంగా నిర్వహించారు. శనివారం గ్రామస్తులు అమ్మవారికి డప్పుచప్పుళ్లతో బోనాలను తీసుకెళ్లి సమర్పించారు. ట్రాఫిక్‌కు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఎస్సై కంకల సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు చేపట్టారు. మాజీ సర్పంచ్ నవ్యానర్సిరెడ్డి, డైరెక్టర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పరామర్శ



జనగామ: పట్టణకేంద్రంలోని 17వ వార్డుకి చెందిన బీఆర్‌ఎస్ కార్యకర్త పెట్లోజు పరమేశ్వరచారి(42) అనారోగ్యంతో శనివారం మృతిచెందాడు. కాగా స్థానిక ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి బాధిత కుటుంబసభ్యులను పరామర్శించి పరమేశ్వరచారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటానని మనోధైర్యం కల్పించారు.

జయప్రదం చేయండి

జఫర్‌గఢ్: ఈ నెల 30, 31 తేదీల్లో మండల కేంద్రంలో నిర్వహించనున్న సీపీఐ జిల్లా స్థాయి శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని పార్టీ జిల్లా కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సిహెచ్ రాజారెడ్డి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశానికి పార్టీ మండల కార్యదర్శి జువారి రమేశ్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రస్తుతం దేశంలో, రాష్ట్రంలో నెలకొన్న రాజకీయ పరిస్థితులు, ప్రజా సమస్యల పరిష్కారం, తదితర అంశాలపై పార్టీ కార్యకర్తలకు అవగాహన కల్పించేందుకు శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రెండు రోజుల పాటు జరగనున్న ఈ శిక్షణ తరగతులకు పార్టీ ప్రతినిధులు సకాలంలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఆది సాయన్న, నాయకులు మండల గట్టుమల్లు, ఎండి జాఫర్, బుచ్చయ్య, కలిల్ తదితరులు పాల్గొన్నారు.

బైకులు ఢీ.. ఒకరికి తీవ్రగాయాలు

చిల్పూరు: మండలంలోని తీగలతండా గ్రామ సమీపంలోని చిన్నపెండ్యాల-తరిగొప్పుల రహదారిపై శనివారం రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొనడంతో ఒకరికి తీవ్రగాయాలయ్యాయి. చిల్పూర్‌కు చెందిన గాదె రాజయ్య తన ద్విచక్రవాహనంపై చిన్నపెండ్యాల నుంచి చిల్పూర్‌కు బయలు దేరాడు. ఇదే మండలం రాజవరానికి చెందిన కరుణాకర్ చిల్పూరు నుంచి సొంతూరుకు వేగంగా వస్తుండగా తీగలతండా సమీపంలో రెండు వాహనాలు ఢీకొన్నాయి. దీంతో కరుణాకర్‌కు తీవ్రగాయాలయ్యాయి. కానిస్టేబుల్ మేకల యాదగిరి క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించాడు. ఎస్సై రాజేందర్ కేసు నమోదు చేసుకున్నట్లు తెలిపారు.

కుట్టుపనితో ఉపాధి



స్కూల్ డ్రెస్సులు కుడుతున్న మహిళలు

- ఐకేపీ, గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు శిక్షణ

చిల్పూరు: మొన్నటి వరకు ఒకరు ఆర్థిక పరిస్థితులతో మధ్యలో చదువు మానేశారు. మరొకరు కుటుంబ పోషణకు కూలీకి వెళ్లేవారు. ఇలా చాలా మంది మహిళలు మహిళా సంఘాల్లో గుర్తింపు ఉన్నప్పటికీ స్థిరంగా ఒక పని అంటూ లేకుండా ఉండేవారు. ఇటీవల అలాంటి వారిని గుర్తించిన ప్రభుత్వం ఐకేపీ, గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పొదుపు సంఘాల మహిళలకు స్కూల్ డ్రెస్‌ల కుట్టుపనులపై శిక్షణ ఇచ్చారు. రానున్న 2024–25 విద్యాసంవత్సరం కోసం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఏకరూప దుస్తులు అందించడానికి జిల్లాలో 56 కుట్టు శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసింది. అందులో భాగంగా మండలంలోని మల్కాపూర్ గ్రామంలో మహిళా సంఘాల ద్వారా ఏర్పాటు చేసిన కుట్టు శిక్షణ కేంద్రంలో 25 మంది మహిళలు యూనిఫామ్స్ కుడుతూ ఉపాధి పొందుతున్నారు.

నాణ్యతతో పనులు చేయిస్తున్నాం



గ్రామంలో అన్ని వసతులతో కూడిన భవనంలో ఏర్పాటు చేసిన కుట్టు పనులకు ప్రతీ రోజు 25 మంది మహిళలు వస్తున్నారు. పనుల్లో నాణ్యత ఉండేలా చూస్తున్నాం. రోజుకు ఒక అధికారి పనులను పరిశీలిస్తున్నారు. తమకు కేటాయించిన టార్గెట్‌ను పాఠశాలలు తెరిచేలోపు అందజేయడానికి కృషిచేస్తున్నాం.

\- ఎలిశాల రజిత, నిర్వాహకురాలు

సొంత ఖర్చులు తీర్చుకుంటున్నా..



కుటుంబ ఆర్థిక ఇబ్బందులతో మధ్యలో చదువు మానేశా. మహిళా సంఘంలో సభ్యురాలిగా ఉన్న తాను యూనిఫామ్స్ కుట్టు పనిలో మూడేళ్ల క్రితం ఐకేపీ ఆధ్వర్యంలో శిక్షణ పొందాను. ప్రస్తుతం గ్రామంలో ఏర్పాటు చేసిన పాఠశాలల విద్యార్థులకు డ్రెస్‌లు కుట్టే పనికి వెళ్తున్నా. రోజుకు రూ. 200 వస్తున్నాయి.

\-అన్నం అక్షర

కూలికి వెళ్లేదాన్ని..



మహిళా సంఘంలో సభ్యురాలిగా ఉన్నతాను కుటుంబ పోషణకు కూలికి వెళ్లేది. పనులు లేనప్పుడు ఇంట్లో ఉండేది. ఆ సమయంలో జిల్లా గ్రామీణాభి వృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కుట్టు శిక్షణ పొందాను. ప్రస్తుతం గ్రామంలో ఏర్పాటు చేసిన విద్యార్థుల యూనిఫామ్స్ కుట్టే పనికి వెళ్తున్నా. రోజుకు రూ. 250 వరకు వస్తున్నాయి.

\- మండల రాజహంస

రోడ్డుకు మోక్షమెప్పుడో..?

- ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- పట్టించుకోని పాలకులు

తరిగొప్పుల: ఆ గ్రామం మండలకేంద్రానికి శివారు గ్రామం.. కూతవేటు దూరంలో ఉన్నా గ్రామానికి బీటి రోడ్డు సౌకర్యం లేదు. చిన్న మారుమూల గిరిజన తండాలకు సైతం బీటీ రోడ్డు ఉన్న ఈ రోజుల్లో ఆ గ్రామానికి బీటీ రోడ్డు సౌకర్యంలేదు. తరాలు, నాయకులు, పాలకులు మారుతున్నా మండలకేంద్రం ఆమ్లెట్ గ్రామం నర్సింగాపూర్ రోడ్డుకు మోక్షం కలగడం లేదు. కంకర తేలి గుంతలమయంగా మారిన రోడ్డుపై నిత్యం వెళ్లే వాహనాలకు, నిత్యావసర సరుకుల కోసం మండలకేంద్రానికి వెళ్లే పాదచారులకు తీవ్ర ఇబ్బందులు తప్పడంలేదని వాపోతున్నారు. మండలకేంద్రం నుంచి నర్సింగాపూర్ మీదుగా పోతారం వరకు బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని పలువురు కోరుతున్నారు. ఎన్నికల సమయంలో తమ గ్రామానికి నాయకులు వస్తున్నారే తప్ప తమ గోడును వినేవారే కరువయ్యారని అసహనం వ్యక్తం చేస్తున్నారు. తమను గెలిపిస్తే గ్రామానికి బీటీ రోడ్డు వేయిస్తామని ఓట్లు దండుకొని వెళ్లిపోతున్నారని, గెలిచిన తర్వాత కనీసం గ్రామం వైపు కన్నెత్తి చూడడంలేదని వాపోతున్నారు. గ్రామానికి బీటీ రోడ్డు వేసిన తర్వాతే రాబోయే ఎన్నికల్లో ఓట్ల కోసం ప్రజాప్రతినిధులకు, నాయకులను తమ గ్రామానికి రావాలని గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు.



ముళ్ల చెట్లతో, కంకర తేలిన నర్సింగాపూర్ రోడ్డు

రోడ్డు వేయాలి..



ఓట్ల కోసమే మా ఊరికి వస్తున్నారు. మా బాధను పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. మీ ఊరి రోడ్డు వేస్తాం అని ఓట్లు అడుగుతారు. గెలిచిన తర్వాత మా ఊరి వైపునకు కన్నెత్తి కూడా చూడరు. మా గోస ఎప్పుడు తీరుతుందో. రోడ్డు త్వరగా వేయాలి.

\- మాచర్ల రాములు, గ్రామస్తుడు

'మల్లన్నకు పట్టభద్రులు గుణపాఠం చెప్పాలి'



స్టేషన్‌ఘన్‌పూర్: మాట్లాడుతున్న రఘునందన్‌రావు



నర్మెట: ప్రచారం చేస్తున్న నాయకులు

స్టేషన్‌ఘన్‌పూర్: తీన్మార్ మల్లన్న బ్లాక్‌మెయిలర్ అని, ప్రశ్నించే వారిని దుర్భాషలాడడమే పనిగా పెట్టుకున్న మల్లన్నకు పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికలో తగిన గుణపాఠం చెప్పాలని మాజీ ఎమ్మెల్యే, మెదక్ పార్లమెంట్ అభ్యర్థి, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి ఎం.రఘునందన్‌రావు అన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక నేపథ్యంలో స్థానిక సిరిపురం గార్డెన్స్ ఫంక్షన్‌హాల్‌లో బీజేపీ ఆధ్వర్యంలో ఎన్నికల సన్నాహక సమావేశాన్ని శనివారం నిర్వహించారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంతరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు. ఈ ఎన్నికలు ఎందుకు వచ్చాయో ఆలోచించాలని, చట్ట సభ అంటే పల్లా రాజేశ్వర్‌రెడ్డికి గౌరవం లేదని ఎద్దేవా చేశారు. పట్టభద్రుల ఓట్లను నోట్లతో కొనేందుకు వస్తున్న బీఆర్‌ఎస్‌కు గుణపాఠం చెప్పాలన్నారు. గుంపు మేస్త్రీ సీఎం రేవంత్‌రెడ్డికి కుర్చీ భయం పట్టుకుందని అన్నారు. పట్టభద్రులు ఆలోచించాలని, పూటకో పార్టీ మారే వారి మాటలు నమ్మి మోసపోవద్దని, పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేస్తున్న బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డిని బలపర్చాలని ఆయన కోరారు.

పార్టీ కార్యకర్తలే నా బలం, బలగం : ప్రేమేందర్‌రెడ్డి

బీజేపీ నాయకులు, కార్యకర్తలే నా బలం, బలగమని, దేశ ప్రధాని మోదీ నాయకత్వంలో పనిచేయడాన్ని అదృష్టంగా భావిస్తున్నానని బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి అన్నారు. విజ్ఞులైన పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో బ్యాలెట్ పేపర్‌లో సీరియల్ నంబర్ 1లో తన పేరుకు ఎదురుగా ఒకటి నంబర్ వేసి గెలిపించాలని ఆయన కోరారు. వరంగల్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి ఆరూరి రమేశ్, రాష్ట్ర, జిల్లా నాయకులు మురళీధర్‌గౌడ్, బొజ్జపల్లి సుభాష్, చిలుక విజయరావు, పి.వెంకటేశ్వర్లు, ఐలోని అంజిరెడ్డి, యుగేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీతోనే అభివృద్ధి సాధ్యం

నర్మెట: బీజేపీతోనే అభివృద్ధి సాధ్యమని, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో గుజ్జుల ప్రేమేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యతా ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పార్టీ మండల శాఖ అధ్యక్షుడు ధరావత్ రాజు, జిల్లా సీనియర్ నాయకుడు శాతెల్లి రాజు, బీజేవైఎం మండల ఉపాధ్యక్షుడు బొల్లం అవినాష్ కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల కేంద్రంతో పాటు వెల్దండలో శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి బైరగోని ఆంజనేయులు, మండల ఉపాధ్యక్షుడు కొన్నె రాజు, బూత్ అధ్యక్షులు వడ్డేపల్లి కిరణ్, కళ్యాణం రాజు, ప్రవీణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బచ్చన్నపేట: ఎమ్మెల్సీ ఎన్నికలో పట్టభద్రులు గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డిని గెలిపించాలని ఆపార్టీ జిల్లా నాయకుడు సద్ది సోమిరెడ్డి కోరారు. మండలంలోని పోచన్నపేట గ్రామంలో పర్యటించి ఓట్లను అభ్యర్థించారు. బంగారు మహేష్, గద్ద రాజు, రాములు, మల్లయ్య పాల్గొన్నారు.

గ్రామాల్లో ప్రచారం

చిల్పూరు: ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో పట్టభద్రుల ఓట్లు బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డికే పడతాయని పార్టీ నాయకుడు గుగులోత్ మధు అన్నారు. మండలంలోని ఫత్తేపూర్ గ్రామంలో పట్టభద్రుల ఇళ్లలో ప్రచారం నిర్వహించారు. తోకల సంపత్‌రెడ్డి, నామాల రాహుల్, కాదుగాయ రమేష్, బ్రహ్మచారి, రజనీకర్, సాదం భీమన్న, బాల్నె శ్రీనివాస్, ఊరడి రాజు, మారబోయిన రమేష్, తోట శ్రీనివాస్, జోగులు ఉన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికకు ఏర్పాట్లు పూర్తి



ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్‌బూత్

కొడకండ్ల: వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక పోలింగ్‌కు సంబంధించిన ఏర్పాట్లను రెవెన్యూ అధికారులు పూర్తి చేశారు. ఈ నెల 27న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికకు సంబంధించిన పోలింగ్‌బూత్‌ను మండలకేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేశారు. మండలంలో మొత్తం 1,315 పట్టభద్రులైన ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. వీరిలో 905 మంది పురుషులు, 410 మంది మహిళలు ఉన్నారు. మండలంలోని గ్రామాల్లోని పట్టభద్రులకు బీఎల్‌ఓల ద్వారా ఓటర్ స్లిప్‌లను అందజేసినట్లు తహసీల్దార్ చిలుకల అంజయ్య తెలిపారు. ఓటుహక్కును పట్టభద్రులు వినియోగించుకోవాలని కోరారు.

ప్రజల కోసం పోరాడేది సీపీఎం



రఘునాథపల్లి: మాట్లాడుతున్న రాపర్తి రాజు

రఘునాథపల్లి: ప్రజల కోసం పోరాడేది సీపీఎం అని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు రాపర్తి రాజు అన్నారు. మండలంలోని కుర్చపల్లిలో పి.నరేష్ అధ్యక్షతన జరిగిన సీపీఎం పార్టీ గ్రామ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు, గ్యారంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. పార్టీ బలోపేతం కోసం పార్టీ శ్రేణులు కృషి చేయాలని ఆయన కోరారు. అదే విధంగా గ్రామంలో మరణించిన సీపీఎం సానుభూతి పరుడు తోకల మైసయ్య మృతదేహాన్ని పార్టీ నాయకులతో ఆయన సందర్శించి నివాళులర్పించారు. సీపీఎం మండల కార్యదర్శి గంగాపురం మహేందర్, గ్రామ కార్యదర్శి కాసాని పుల్లయ్య, మాజీ ఉప సర్పంచ్ మంచాల మల్లేష్, తోకల రాజు, టి నరేష్, వెంకటయ్య, రాజు పాల్గొన్నారు.

రాజకీయ శిక్షణ తరగతులకు తరలిరండి

జఫర్‌గఢ్: స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ కేంద్రంలో ఈ నెల 31 జూన్ 1వ తేదీన రెండు రోజుల పాటు నిర్వహించనున్న జిల్లా స్థాయి సీపీఎం రాజకీయ శిక్షణ తరగతులకు తరలిరావాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు రాపర్తి రాజు కోరారు. మండల కేంద్రంలో పార్టీ ముఖ్యకార్యకర్తలతో ప్రత్యేక సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాజు హాజరై మాట్లాడారు. ప్రస్తుతం దేశంలో జరుగుతున్న రాజకీయ, సామాజిక, ఆర్థిక పరిస్థితులను చర్చించుకోవడం జరుగుతున్నదన్నారు. పార్టీ నిర్మాణం శాఖల పని పద్ధతులు బోధించేందుకు గాను శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పార్టీ మండల కార్యదర్శి రాపర్తి సోమయ్య, నాయకులు కాట సుధాకర్, గుండెబోయిన రాజు, వడ్లకొండ సుధాకర్, నక్క యాకయ్య, నల్లతీగల శ్రీనివాస్, ఎండి షబానా తదితరులు పాల్గొన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్: ఈనెల 31 నుంచి జూన్ 1వ తేదీ వరకు ఘన్‌పూర్ పట్టణ కేంద్రంలో నిర్వహించనున్న సీపీఎం జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను నిర్వహించనున్నట్లు సీపీఎం మండల కార్యదర్శి మునిగెల రమేష్ అన్నారు. మండలంలోని రంగరాయగూడెంలో సీపీఎం గ్రామ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పార్టీ నాయకులు మంద ఇలిషన్, ఎం.నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

'తీన్మార్ మల్లన్నను గెలిపించండి'



నర్మెటలో ప్రచారం నిర్వహిస్తున్న నర్సింహారెడ్డి

నర్మెట: వరంగల్ ఖమ్మం నల్లగొండ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యతా ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు గంగం నర్సింహారెడ్డి, జిల్లా కార్యదర్శి భూక్య జయరాం నాయక్ కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించిన వారు కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న పథకాలను, యువతకు కల్పించిన ఉపాధి, ఉద్యోగాలను పట్టభద్రులకు వివరించారు. ప్రచారంలో మండల శాఖ అధ్యక్షుడు రాజబోయిన లక్ష్మీనారాయణ, పట్టణ అధ్యక్షుడు ప్రజ్ఞాపురం శ్రీధర్, గౌట్టె రాజశేఖర్, వంగ విక్రం గౌడ్, పల్లె ప్రభుదాస్, కాశెట్టి బాలనర్సింహ, గద్దం వినోద్, కన్నెబోయిన శ్రీనివాస్, పులి కనకయ్య, సంగి మల్లేష్, దొండ కాయల కుమార్ పాల్గొన్నారు.

చిల్పూరు: ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో తీన్మార్ మల్లన్న గెలుపుఖాయమని పార్టీ జిల్లా నాయకులు, చిల్పూరు ఆలయ శాశ్వత అభివృద్ధి దాత పొట్లపల్లి శ్రీధర్‌రావు అన్నారు. మండలంలోని పలు గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గడ్డమీది సురేష్, చిర్ర నాగరాజు, మామిడాల లింగారెడ్డి, రవీందర్, బాలరాజు, రంజిత్‌రెడ్డి పాల్గొన్నారు.

రఘునాథపల్లి: కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను ఎమ్మెల్సీగా గెలిపించాలని మండలంలోని నిడిగొండలో కాంగ్రెస్ నాయకులు పట్టభద్రుల ఇంటింటికి వెళ్లి విస్తృత ప్రచారం చేశారు. ఎండీ అబ్బాస్‌మియా, నర్సింహులు, వెంకన్న, ఆంజనేయులు, చిన్నా పాల్గొన్నారు.

మల్లన్నను ఆదరించి గెలిపించాలి

కొడకండ్ల: పట్టభద్రులు తీన్మార్ మల్లన్నను ఆదరించి గెలిపించాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ధరావత్ సురేష్‌నాయక్ కోరారు. మండలకేంద్రంలో స్థానిక నాయకులతో కలిసి ఆయన పట్టభద్రులైన ఓటర్ల ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు రవీందర్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు భిక్షపతి, నాయకులు అమరేందర్ రెడ్డి, మధుసూదన్, శ్రీవర్ధ పాల్గొన్నారు.

జనగామ రూరల్: ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో సీపీఎం మద్దతు తెలిపిన తీన్మార్ మల్లన్నను గెలిపించాలని పార్టీ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి కోరారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్యనాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జోగు ప్రకాష్, గోపి, విజేందర్, ఉపేందర్, చందు, నరేందర్, వెంకటేష్ పాల్గొన్నారు.

మల్లన్నకే మున్నూరుకాపుల మద్దతు

తీన్మార్ మల్లన్నకే మున్నూరుకాపుల మద్దతు ఉంటుందని ఆ సంఘం మాజీ జిల్లా అధ్యక్షుడు తోట సత్యం అన్నారు. పట్టణంలో ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాపు గ్రాడ్యుయేట్లు మల్లన్నకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. పట్టణ అధ్యక్షుడు నల్లగొండ మహేందర్, చంద్రమౌళి, రవీందర్, భాస్కర్‌శ్రవన్ బాబు పాల్గొన్నారు.

బచ్చన్నపేట: కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను పట్టభద్రులు ఆదరించి గెలిపించాలని నక్కవానిగూడెం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బోడపట్ల ఐలయ్య అన్నారు. గ్రామంలో పట్టభద్రుల ఇళ్లకు వెళ్లి ఓట్లను అభ్యర్థించారు. అరుకల శ్రీనివాస్, చెరుకూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

మల్లన్న గెలుపు ఖాయం

పాలకుర్తి టౌన్: ఎమ్మెల్సీగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపు ఖాయమని పార్టీ బ్లాక్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ అన్నారు. పాలకుర్తి మండలం బొమ్మెర గ్రామంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. సురేష్, వెంకటాచారి, యాకన్న, సోమయ్య, సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొండ శ్రీను, అశోక్ పాల్గొన్నారు.

ఘనంగా హనుమాన్ శోభాయాత్ర



నర్మెట: శోభాయాత్రలో మాలధారులు



బచ్చన్నపేట: నగరసంకీర్తనలో స్వాములు

నర్మెట: మండలంలోని ఆగాపేటలో గురుస్వామి కోనేటి మల్లేషం ఆధ్వర్యంలో శనివారం హనుమాన్ శోభాయాత్రను మాలధారులు ఘనంగా నిర్వహించారు. హనుమాన్ దేవాలయంలో స్వామివారికి చందనాభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించి భారీ హనుమాన్ విగ్రహాన్ని వాహనంలో పుర వీధులగుండా శోభాయాత్రను నిర్వహించారు. ఈసందర్భంగా భక్తులు, మహిళలు హారతులతో స్వామికి స్వాగతం పలుకడంతో వీధులన్నీ జై శ్రీరాం నామంతో మారుమోగాయి. అనంతరం అన్నదాన వితరణ చేపట్టారు. శోభాయమానంగా నిర్వహించిన కార్యక్రమంలో 45 మంది స్వాములు, భజన మండలి భక్తులు, యువకులు పాల్గొన్నారు.

నగర సంకీర్తన

బచ్చన్నపేట: మండలంలోని బండనాగారం గ్రామంలో హనుమాన్ స్వాములు నగర సంకీర్తన చేపట్టారు. స్వాములు ఆలయం నుంచి హనుమాన్ చిత్రపటంతో భజనలు చేసుకుంటూ వీధుల్లో తిరిగారు. కాగా, స్వాములకు సుంకోజు రజిత, కృష్ణమూర్తి దంపతులు అన్నదానం చేశారు. స్వాములు సురేష్, భరత్, పరమేష్, దిలీప్, శరత్, బాబు, భాస్కర్, సాయిబాబ పాల్గొన్నారు.

విత్తన కొనుగోలులో అప్రమత్తంగా ఉండాలి

కొడకండ్ల: వానా కాలం పంటల సాగు కోసం విత్తనాలు కొనుగోలులో రైతులు అప్రమత్తంగా ఉండాలని సహాయ వ్యవసాయ సంచాలకులు పర్శరాం నాయక్ సూచించారు. శనివారం ఏడునూతుల రైతువేదికలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. వ్యవసాయ శాఖ అనుమతులు లేకుండా గుర్తు తెలియని వ్యక్తులు విక్రయించే విత్తనాలను ఎట్టి పరిస్థితుల్లో రైతులు కొనుగోలు చేయొద్దని, లైసెన్స్ కలిగిన దుకాణంలోనే విత్తనాలు కొనుగోలు చేయాలని, రశీదును తప్పక తీసుకోవాలని, రశీదులో విత్తనాల గడువు తేదీలను తప్పక రాయించుకోవాలని సూచించారు. పంట పూర్తయ్యే వరకు కూడా రశీదుతో పాటు విత్తనాల ఖాళీ ప్యాకెట్లు భద్రపర్చుకోవాలన్నారు. విడిగా ఉన్న విత్తనాలు కొనుగోలు చేయొద్దని రైతులకు సూచించారు. ఈ సమావేశంలో ఏఈఓ సువర్ణ, రైతులు పాల్గొన్నారు.


దేవరుప్పుల: దేవరుప్పుల: వ్యవసాయ సాగు సీజన్‌లో మాయమాటలు చెప్పే నకిలీ విత్తనాల వ్యాపారుల బారిన రైతులు పడకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని మండల వ్యవసాయ విస్తీర్ణాధికారి సూదగాని సాగర్ సూచించారు. మండలంలోని కామారెడ్డిగూడెంలో పత్తి విత్తనాల కొనుగోలుపై రైతులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. పాల ఉత్పత్తిదారుల సంఘం చైర్మన్ గులాం రసూల్, ఖలీల్, గిరియాదవ్, మరాటి కృష్ణ, మొలుగూరి యాదగిరి, ఓడపల్లి పుల్లయ్య, ఆవుల మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ అభ్యర్థిని గెలిపించాలి

జనగామ: వరంగల్, నల్లగొండ, ఖమ్మం ఉమ్మడి జిల్లాల బీఆర్‌ఎస్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేశ్ రెడ్డికి తెలంగాణ ప్రైవేట్ లెక్చరర్స్ అసోసియేషన్ సంపూర్ణ మద్దతు తెలుపుతుందని సంఘ జిల్లా అధ్యక్షుడు దేవరకొండ వెంకటేశ్ తెలిపారు. శనివారం ఆయన జనగామలో మాట్లాడుతూ జిల్లాలోని ఉద్యోగ, ఉపాధ్యాయ, నిరుద్యోగ పట్టభద్రులు రాకేశ్‌రెడ్డిని ఉప ఎన్నికలో గెలిపించాలన్నారు. భవిష్యత్‌లో రాకేశ్‌రెడ్డి అందరి సమస్యల గొంతుకగా పెద్దల సభలో చర్చిస్తారన్నారు. ఆయన వెంట సంఘ ప్రతినిధులు కె.ఐలయ్య, నోముల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బచ్చన్నపేట: కాంగ్రెస్ పార్టీ ఆచరణకు సాధ్యం కాని హామీలను ఇచ్చి ప్రజలను మభ్యపెడుతుందని రైతుబంధు సమితి జిల్లా మాజీ కోఆర్డినేటర్ ఇర్రి రమణారెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ఆయన ఎమ్మెల్సీ ఎన్నికలో బీఆర్‌ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మండల అధ్యక్షుడు బొడిగం చెంద్రారెడ్డి, నాయకులు కొండి వెంకట్‌రెడ్డి, ఈదులకంటి ప్రతాప్‌రెడ్డి, దస్తగిరి, సిద్ధిరాంరెడ్డి, అజీమ్, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.


రుగ్మతలపై అవగాహన ఉండాలి



మాట్లాడుతున్న సీఐ రఘుపతి

జనగామ రూరల్: సమాజంలోని రుగ్మతలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జనగామ సీఐ రఘుపతి సూచించారు. శనివారం రాత్రి మండలంలోని గోపరాజుపల్లిలో పోలీస్ కళా బృందం ఆధ్వర్యంలో సమాజంలోని రుగ్మతలపై కళారూపాలతో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్సై సృజన్, పోలీస్ కానిస్టేబుల్ ఆఫీసర్లు, కళాబృందం ఇన్‌చార్జ్ ఏఎస్సై నాగమణి, విలియమ్, వెంకటేశ్వర్లు, రత్నయ్య, శ్రీనివాస్, విక్రంరాజు, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

జిల్లాకు ఐలమ్మ పేరు పెట్టాలి



పాలకుర్తి: జనగామ జిల్లాకు వీరవనిత చిట్యాల ఐలమ్మ పేరు పెట్టాలని తెలంగాణ రజక సంఘం సమన్వయ కమిటీ రాష్ట్ర అధ్యక్షురాలు చిట్యాల శ్వేత, సంపత్ కోరారు. ఈ మేరకు శనివారం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డిలను వారి నివాసంలో కలిసి వినతి పత్రం అందజేశారు.